# బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్ అధికారులు

## ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమామహేశ్వర్.

*పోలీసులు విధినిర్వహణలో వినియోగించే ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక ఉపకరణాల గురించి విద్యార్థులకు స్వయంగా వివరించిన ఎస్పీ*

*ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడమే ముఖ్య ఉద్దేశం*

*ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుంది*

*జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్*





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 30**

ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రజలకు వివరించడమే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించే స్మారకోత్సవాలలో భాగంగా అక్టోబర్ 30 గురువారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది విధినిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, పరికరాలు, వాటి పనితీరు, సాంకేతిక సాధనాలను గురించి, వేలిముద్రలు సేకరించే పరికరాలు వాటి ఉపయోగాల గురించి ఎస్పీ గారు స్వయంగా విద్యార్థులకు వివరించారు. "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని వీక్షించడానికి బాపట్ల జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీస్ అధికారులు విఐపీ బందోబస్తుల్లో, ప్రధానమైన కార్యాలయాల్లో తనిఖీకి ఉపయోగించే పరికరాలు, పోలీసులు సంభాషించుకోవడానికి ఉపయోగించే మ్యాన్ ప్యాక్ సెట్ల గురించి, నేర పరిశోధనలో ఉపయోగించే పోలీస్ జాగిలాల బృందాల గురించి, పోలీస్ కంట్రోల్ రూమ్‌లో ఉండే బాడీ వోర్న్ కెమెరాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎమ్.ఎస్) కెమెరాల గురించి, డ్రోన్ కెమెరాలు, డ్రోన్ల గురించి, శక్తి బృందాల పనితీరు, సైబర్ నేరాల గురించి, వన్ స్టాప్ సెంటర్ పనితీరు, పోలీస్ అధికారుల ర్యాంకులు వారు నిర్వహించే విధుల గురించి, సమాజంలో పోలీస్ పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21 నుండి 31వ తేదీ వరకు దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ సంస్మరణ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లాలో అక్టోబర్ 21న స్మృతి పరేడ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 21న నిర్వహించిన స్మృతి పరేడ్, పోలీస్ అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం, వారిని గౌరవించి సన్మానించడం, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా పోలీస్ కుటుంబాల పిల్లలకు, పోలీస్ సిబ్బందికి కూడా వ్యాసరచన, డిబేట్ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. వీటితో పాటు మారథాన్, వాక్‌థాన్ కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగిందన్నారు. కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. అక్టోబర్ 31న శుక్రవారం మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పోలీస్ అమరవీరుల కుటుంబాలను, జిల్లా ప్రజలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలకు పోలీస్ శాఖకు మధ్య సత్సంబంధాలను పెంపొందించడం, యువతను భాగస్వామ్యం చేసి చట్టాలపై, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ శాఖ నిర్వహించే విధులు ఏ విధంగా ఉంటాయి, పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పనితీరు, ముఖ్యమైన వీఐపీ బందోబస్తుల్లో పోలీస్ శాఖ నిర్వహించే విధులు, మహిళలకు సేవలు అందించేందుకు శక్తి బృందాలు నిర్వహించే విధులు, సాంకేతిక విభాగం పనితీరు, డ్రోన్ల వినియోగం, సీసీ కెమెరాల ఉపయోగాలు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్.హెచ్.ఎమ్.ఎస్) కెమెరాలు ఏ విధంగా పనిచేస్తాయి, వాటిని ఉపయోగించి ఇంటిలోకి ప్రవేశించిన వారిని ఎలా పట్టుకుంటారు వంటి విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ పి. విజయసారథి, సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, ఎస్‌బీ సీఐ జి. నారాయణ, ఎస్సీ ఎస్టీ సెల్ సీఐ అహ్మద్ జానీ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కె. శ్రీనివాసరావు, ఇంకొల్లు సీఐ రమణయ్య, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## మొంథా తుఫాన్ వలన పునరావాస కేంద్రంలోని నిర్వాసితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన తాసిల్దార్ కే రవిబాబు



**పెన్ పవర్, అక్టోబర్ 30, అద్దంకి**

బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మొంథా తుఫాన్ వలన నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో ఉన్న పునరావాస నిర్వాసిత కేంద్రాలలో తలదాచు కున్న బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, పంచదార కేజీ. నూనె కేజీ, కంది పప్పు కేజీ లు తాసిల్దార్ కె రవిబాబు గురువారం సాయంత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని పరిశీలించిన తాసిల్దార్ రవిబాబు, రైల్వే అధికారులు

### - పెన్ పవర్ వార్తకు స్పందన

**పెన్ పవర్, అక్టోబర్ 30, అద్దంకి**

మొంథా తుఫాను కారణంగా నియోజకవర్గంలోని సంతమాగులూరు మండలం వెల్లలచెరువు గ్రామం లో ఉన్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిలు సాగర్ కాలువల తలపిస్తున్న అండర్పాస్ బ్రిడ్జి పెన్ పవర్ లో ప్రచురించిన వార్తకు స్పందిస్తూ మండల తాసిల్దార్ కే రవిబాబు వెల్లలచెరువు గ్రామంలోని రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని పరిశీలించారు. దీంతో పరిశీలనకు వచ్చిన రైల్వే అధికారులతో తాసిల్దార్ రవిబాబు మాట్లాడారు. వర్ష ప్రభావంతో పాటు గ్రామంలో ఉన్న మురుగునీరు మొత్తం ఈ అండర్పాస్ బ్రిడ్జిలోకి చేరడంతో రెండు ప్రవేశ మార్గాలు పూర్తిగా నిండి గ్రామస్తులకు రాకపోకలకు అంతరాయం కలుగుతున్నదన్నారు . దీనికి పూర్తి శాశ్వత మార్గానికి సుగమనం పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. బ్రిడ్జిలో ఉన్న నీరుని, రైల్వే ట్రాక్ ప్రక్కనే ఉన్న నీటిని తోడే ఇంజన్లను ఆయన పరిశీలించారు. ఈ సమస్యకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి సమస్యకు పరిష్కార మార్గానికి త్వరగా చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తున్నట్లు తాసిల్దార్ కే రవిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గుంటూరు బాబు, పంచాయతీ కార్యదర్శి నాయకులు ఆలూరి శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## "తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఏలూరి పర్యటన - రైతులకు భరోసా"

**చిన్నగంజాం, పెన్ పవర్, అక్టోబరు 30**

చిన్నగంజాం మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఏలూరి విస్తృత పర్యటన నిర్వహించారు. చిన్నగంజాం గ్రామంలో పలు పంట పొలాలను సందర్శించిన ఆయన, రైతుల సమస్యలను ఆరా తీశారు. ప్రజలకు, రైతులకు అధైర్యం చెందవద్దని, ప్రభుత్వం తమ వెన్నంటి ఉందని భరోసా ఇచ్చారు. పంట నష్టం నివేదికలను వెంటనే సిద్ధం చేయాలని, ఒక్క రైతు కూడా నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కడవకుదురు గ్రామంలో నీటమునిగిన పంట పొలాలను ఆయన పరిశీలించగా, వరదల నేపథ్యంలో మృతి చెందిన కోళ్లు చూసి సంబంధిత శాఖాధికారులతో చర్చించారు. చింతగుంపుల, గొనసపూడి, భీమవరం గ్రామాలలో నీట మునిగిన పంటల పరిస్థితిని పరిశీలించారు. రాజు బంగారు పాలెం (ఆర్‌బి ఛానల్) వద్ద గండ్లు పూడ్చించే చర్యలు తక్షణం పూర్తి చేయాలని డి.ఈ. ప్రసాద్‌ను ఆదేశించారు. రొంపేరు వద్ద గ్రామంలోకి వరదనీరు రాకుండా షట్టర్లు ఏర్పాటు చేయాలని డి.ఈ. సుబ్బారావును ఆదేశించారు. వరద కాలువల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గోనసపూడి–కోమ్మామురు కెనాల్ నుంచి ఆప్పేరు వరకు లాకులు ఏర్పాటు చేయాలని, గొనసపూడి వద్ద కేడబ్ల్యూడీ గండ్లు పూడ్చాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోద వీరయ్య, అజాద్, నక్కల రాఘవులు, కొండ్రగంటి శ్రీహరి, బత్తుల శ్రీనివాసరావు, సందు శ్రీనివాసరావు, తుమ్మలపెంట జయరావు తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ బాధితులను పరామర్శించిన టీడీపీ ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్









**వేటపాలెం,పెన్ పవర్,అక్టోబర్ 30**

వేటపాలెం మండలం అక్కయ్యపాలెం పంచాయతీ పరిధిలోని రోశయ్య కాలనీ వద్ద తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. బాధితులతో మాట్లాడిన మహేంద్రనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం పూర్తిగా ప్రజల పక్కన నిలుస్తుందని, సహాయక చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. బాధితుల పునరావాసానికి పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనష్టపోయిన రైతుల్ని ఆదుకోండి

### పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ని కలిసి తడిసిన పంటల మొక్కలను చూపిస్తున్న రజిని

### కలెక్టర్ కు మాజీమంత్రి విడదల రజిని వినతి -అన్నదాతలకు జరిగిన నష్టం గురించి కలెక్టర్‌కు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 30:**

చిలకలూరిపేట: మొంథా తుఫాను సష్టించిన బీభత్సంతో పల్నాడు జిల్లాలో ప్రధానంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో రైతులు సర్వం కోల్పోయారని మాజీమంత్రి విడదల రజిని జిల్లా కలెక్టర్ కతిక శుక్లా దష్టికి తీసుకెళ్లారు. గురువారం కలెక్టరేట్‌లో ఆమెను కలిసి తుఫాను నష్టం వివరాలతో కూడిన సమగ్ర వినతిపత్రాన్ని అందజేశారు. పల్నాడు జిల్లాలోనే చిలకలూరిపేట నియోజకవర్గంలో అత్యధిక వర్షపాతం నమోదైనందున, నియోజకవర్గాన్ని 'వరద ప్రభావిత ప్రాంతంగా' గుర్తించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని రజిని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.



## వరదపై నిరంతర పర్యవేక్షణ

### తహశీల్దార్ ప్రభాకరరావు





**చిన్నగంజాం,పెన్ పవర్, అక్టోబర్ 30**

మండల పరిధిలోని పెదగంజాం, గొనసపూడి గ్రామాల్లో వరద పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తహశీల్దార్ జె. ప్రభాకరరావు తెలిపారు. వాగులు, రైల్వే అండర్‌పాస్, రొంపేరు, కొమ్మమూరు కాలువలలో నీటి మట్టం పెరిగిపోవడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీసు, పంచాయతీ రాజ్ శాఖల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని ఆయన చెప్పారు. పెదగంజాం గ్రామం జల దిగ్బంధంలో చిక్కుకుందని, ఉప్పుగుండూరు– పెదగంజాం రహదారిపై రైల్వే అండర్‌పాస్, నాగన్న వాగు, పోలేరమ్మ ఆలయం దగ్గర నీటి ప్రవాహం అధికంగా ఉందని వివరించారు. చిన్నగంజాం–పెదగంజాం రహదారిపై మద్రాసు కాలువ పొంగిపోవడంతో రహదారి ప్రమాదకరంగా మారిందని తెలిపారు. జన భద్రత దృష్ట్యా రహదారులను పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బందితో మూసివేసినట్లు చెప్పారు. రైల్వే అండర్‌పాస్‌లో నిల్వైన వరద నీటిని మోటార్ల సాయంతో బయటకు తోడివేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె. ప్రభాకరరావు, కోకి భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ శివనాగేశ్వరరావు, విఆర్వో శ్రీదేవి పాల్గొన్నారు.

## బాపట్లలో ఏసీబీ దాడులు ..

### ఎఫ్ ఆర్ ఓ రమణారావు ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల అక్టోబర్ 30:**

నగరవనం నిర్మాణ పనులలో జరిగిన లావా దేవీలలో 1,50,000 డిమాండ్ చేసిన ఎఫ్ఆర్ఓ రమణారావు. లంచం ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ అధికారులకు పట్టించిన కాంట్రాక్టర్.



## డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులు ప్రారంభం



**వేటపాలెం,పెన్ పవర్, అక్టోబర్ 30 :**

మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని బిబిహెచ్ డిగ్రీ కళాశాల పరిసర కాలనీలో ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల నిలిచిపోయిన వర్షపు నీరు తొలగించేందుకు డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ పనులు ప్రారంభమయ్యాయి. స్థానిక ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు తెలిపారు వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నామని. గురువారం ఎన్.హెచ్.216 రహదారి క్రింద ఏర్పాటుచేసిన తూములు ఇరువైపులా ఆక్రమణలతో మూసుకుపోవడంతో, వాటిని జెసిబి సహాయంతో కుందేలు వరకు గాడిని ఏర్పరచి నీరు వెళ్లే మార్గం సుగమం చేసినట్లు పేర్కొన్నారు. ఎన్.హెచ్.216 సమీపంలో కొందరు డ్రైనేజీ, రోడ్డు భూములను ఆక్రమించుకోవడం వలన అకాల వర్షాల సమయంలో వరద నీరు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆక్రమణలను తొలగించే చర్యలు తీసుకుంటామని రాజేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్ఐ పి. జనార్ధన్, ఈ.ఓ. ఆర్.డి. చక్రవర్తి, చల్లారెడ్డి పాలెం పంచాయతీ సెక్రటరీ సంపత్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు సహాయక చర్యలు

### నరసరావుపేట శాసనసభ్యుడు చదలవాడ అరవింద్ బాబు

**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి అక్టోబర్ 30**

నరసరావుపేట లో తుఫాను కారణంగా ఒకటవ వార్డు చంద్రబాబు నాయుడు కాలనీలో ఇళ్లల్లోకి నీళ్లు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నరసరావుపేట శాసనసభ్యుడు చదలవాడ అరవింద్ బాబు ఆదేశాల మేరకు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబాలకు గురువారం మధ్యాహ్నం త్రాగునీరు, భోజనం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ కోలిపాక చంద్రశేఖర్, నాయకులు పత్తిపాటి పుల్లయ్య, కొల్లి నరసింహారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. నాయకులు ప్రజల సమస్యలను తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టేలా అధికారులతో మాట్లాడారు.



